ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -176 పేజీలు - 08 వెల - 04/- శనివారం 19 ఏప్రిల్ 2025

# భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు




**యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు**

**కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్**

**భారీతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. మిగతాది 2లో...



# రూ.800 కోట్ల ఆస్తుల అటాచ్..

## జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ దూకుడు..! -ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు

- రూ. 793 కోట్ల విలువైన దాల్మియా సిమెంట్ ఆస్తులు
- భారతి సిమెంట్స్‌లో దాల్మియా పెట్టుబడులు
- రూ. 10 షేరును రూ. 175 పెట్టి కొనుగోలు
- 2 లక్షల షేర్లను రూ. 1,440 ధరతో కొన్న దాల్మియా
- మనీలాండరింగ్ ఆరోపణలపై సీబీఐ కేసు

జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా భారత్ సిమెంట్స్ లిమిటెడ్ (డీబీసీఎల్)కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన రూ.793.34 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి చెందిన భారతి సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడిపై 2011లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ కేసు ఆధారంగా డీబీసీఎల్ ఆస్తుల జప్తుకు ఆదేశాలు ఇచ్చామని ఈడీ తెలిపింది. డీబీసీఎల్ గతంలో హైదరాబాద్‌లో రూ. 377.26 కోట్లతో కొనుగోలు భూమిని అటాచ్ చేశామని వివరించింది. 2లో

## ప్రధాన మంత్రి పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకు పోతుంది



**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారు**

**గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లాంటి ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ల ద్వారా భారతదేశ మరింత అభివృద్ధి చెందుతుంది**

**కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %డ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి**

2లో

# కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డే.!



**మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయసాయిరెడ్డి**

విజయవాడ, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు-చేసి.. కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. మిగతాది 2లో...

# బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిషేధం

**సమగ్రచట్టం తెస్తామన్న మంత్రినారా లోకేశ్**



అమరావతి, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :
బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.

# మహిళలకు పెద్దపీట

**బీఆర్ఎస్ రజతోత్సవ సభ...**

**నేతలకు కీలక సూచనలు చేసిన కేసీఆర్**

**ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ**

**వరంగల్ జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ భేటీ**

**సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీలు కవిత, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



2లో

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

**భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు**

**స్వాగతించిన పవన్ కల్యాణ్**

**భారత సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి**

**మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ**



2లో

# 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

**జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన**

**సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిని ఒప్పందం**

హైదరాబాద్ ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి ::జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ-డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. మిగతాది 2లో...



# 'ఈ-వ్యర్థాల రీసైకిల్ '

**'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు**

**ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర**

**ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్**

అమరావతి, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :
ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. మిగతాది 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రధాన మంత్రి పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకు పోతుంది

**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారు**

**గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లాంటి ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ల ద్వారా భారతదేశ మరింత అభివృద్ధి చెందుతుంది**

**కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %డ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,%డ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి**



**కర్నూలు** ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : కర్నూలు,కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %డ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,%డ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.శుక్రవారం గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్ ను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అన్నారు..ప్రస్తుతం మనము అభివృద్ధి చెందడంలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉన్నామని త్వరలోనే 3వ స్థానానికి చేరుకుంటాము అన్నారు.. గత 10 సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకొని పోతుందన్నారు.. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు తీగలు అనేవి ఉన్నాయని తెలియకుండా ఉన్నవారికి మన ప్రభుత్వంలో కరెంటు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ప్రతి ఇంటిలో కరెంటుతో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు.. పిఎం సూర్యగర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జ్ లకే విద్యుత్ వినియోగించుకుంటున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు%ొ% ఈ ప్రాజెక్టు వల్ల తను చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉన్నాను అన్నారు.. ఎందుకంటే ఇది ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు అని ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం అదే నీటిని మళ్లీమళ్లీ వినియోగించుకుని విద్యుత్తు ని ఉత్పత్తి చేయడం అనేది చాలా మంచి విధానం అన్నారు. ఈ విధమైన ఆలోచనలు మరియు యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇటువంటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము ఆహ్వానిస్తుందని మరియు వీటికి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందన్నారు.. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు..ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లో 4,000 %వీఔ% సౌర, 1,000 %వీఔ% పవన మరియు 1,680 %వీఔ% పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు.. గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు..ఈ విధంగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు.విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిక్బల్లాపూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

(మొదటి పేజి తరువాయి)

మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు.

# రూ.800 కోట్ల ఆస్తుల అటాచ్..

న్యూఢిల్లీ,, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ



కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. 2009-2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ది పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టుందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

**ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్**

గజ్వేల్, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ÷- సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు-, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు



సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల హామీలను నెరవేర్చడమే లక్ష్యం

**24 గంటల వ్యవధిలో పాస్టర్ల అకౌంట్లకు గౌరవ వేతనం జమ**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి** ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : మైనారిటీలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకెళుతున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.రాష్ట్రంలోని పాస్టర్లకు ఒకేసారి 7 నెలల గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 30 కోట్లు విడుదల చేయడమే కాకుండా, కేవలం 24 గంటల లోపలే ఆ మొత్తాన్ని పాస్టర్ల అకౌంట్లకు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ అమరావతిలో శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2014 మే నెల నుంచి నవంబర్ వరకు 7 నెలల గౌరవ వేతనం, ఒక్కొక్కరికి రూ.35000 మొత్తాన్ని గుడ్ ఫ్రైడే కు ముందు రోజున రాత్రికి వారి అకౌంట్లకు జమ చేసేసామని, మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు ప్రభుత్వం విడుదల చేసిన గౌరవ వేతనం చెల్లింపులో నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం 7 నెలలకు ఒకేసారి రూ. 35000 ను 8412 మంది పాస్టర్లకు చెల్లింపు ప్రక్రియ ఆన్లైన్ లో పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగిలిన కేవలం 15 మందికి మాత్రం వారికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ నెంబర్లు యాక్టివేషన్ లో లేని కారణంగా గౌరవ వేతనం జమ కాలేదని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం ఆహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డే.!

(మొదటి పేజి తరువాయి)

అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు 3 గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డా. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా? అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటు-న్నారు. నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ- ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# 'ఈ-వ్యర్థాల రీసైకిల్ '

(మొదటి పేజి తరువాయి)

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

**భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపుస్వాగతించిన పవన్ కల్యాణ్**

అమరావతి, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# బిజెపిలో మారుతున్న సమీకరణాలు

## సమర్థ అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు -పార్టీ,ప్రభుత్వంలో మార్పులు అంటూ ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : బిజెపి తదుపరి అధ్యక్షుడి ఎంపికపై బిజెపి ఇంకా స్పష్టత ఇవ్వకున్నా.. సమర్థ నేత అన్వేషణలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణ్యాదికి చెందిన, బలహీనవర్గాలకు చెందిన నాయకుడిని ఎంపికచేసే పనిలో ఉన్నట్లు దేశ రాజధానిలో వార్తలు ప్రచారం అవుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడితో పాటు, పలు రాష్ట్రాల అధ్యక్షులను నియమించాల్సి ఉంది. సామాజజిక సమీకరణాలు కూడా ముఖ్యమే. అన్నింటికీ మించి ఆర్ఎస్ఎస్ భావజాలానికి దగ్గరగా ఉన్న సమర్థ నేత కూడా అవసరమే. ఈ క్రమంలో గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు బలంగా వినిపించింది. మధ్యప్రదేశ్ సిఎంగా బలమైన ముద్ర వేసారు. ఇప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఆయనపట్ల ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకత ఉండకపోవచ్చు. ఇదంతా ఒక ఎత్తయితే దక్షిణాదిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని మోడీ సందర్శించడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో త్వరలో భారతీయ జనతా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక మార్పులు



జరగనున్నట్లు రాజకీయ ప్రచారం సాగుతోంది. మరో వారం పది రోజుల్లో బీజేపీకి జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీపై పూర్తిగా పట్టుబిగించి ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయనున్న బలమైన నేతనే పార్టీ అధ్యక్షుడుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేతలకు, బీజేపీ అగ్రనేతలకు మధ్య చర్చ సాగిందన్న ప్రచారం కూడా ఉంది. ఈ క్రమంలోనే బలమైన నేత అన్వేషణలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, హరియాణా సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను కూడా నియమించాల్సి ఉంది. పార్టీలో సిద్ధాంతానికి కట్టుబడి ఉండే నేతలను ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియమించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ప్రధాని మోదీ పూర్తిస్థాయి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరపనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్నవారికి అవకాశం కల్పించనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పార్టీలోనూ, మంత్రివర్గంలోనూ యువనేతలకు కూడా కీలక ప్రాధాన్యం కల్పించనున్నట్లు- తెలిసింది. నాలుగైదు రాష్ట్రాల్లో గవర్నర్లను కూడా మార్చే అవకాశాలు లేకపోలేదు. మరోవైపు హోంమంత్రి అమిత్ షా కూడా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ తో చర్చలు జరిపారు. మోదీ కూడా వీరితో మంతనాలు జరిపినట్లు సమాచారం. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను కేంద్రంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆయన దక్షిణాదిలో,ముఖ్యంగా తమిళనాడులో ప్రభావంచూపే నేతగా ఎదిగారు. అన్నాడిఎంకేతో బీజేపీ జతకట్టడంతో ఆయన తమిళనాడు అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అన్నామలైను కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశం కూడా లేకపోలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి.

# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ?

ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్ధికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్ధం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల



అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలిసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలుపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం

## శ్రామికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :: సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ది కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో



ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పారు ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

# డిప్యూటీ సిఎం పవన్ పెద్ద మనసు

## గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు

## కాళ్లకు చెప్పులతో కనిపించిన గిరిజనులు



అమరావతి, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెదపాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగంగా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందకీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందుకున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పవన్ సర్ వచ్చి మా పోరాటాలను గుర్తించారు. మరే ఇతర నాయకుడు మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు.ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్‌తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు గురువారం ప్రతి ఇల్లు తిరుగుతూ వాటిని పంపిణీ చేశారు. తమ కష్టం తెలుసుకొని.. చొరవ తీసుకొని తీర్చిన పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

# వీధిభాష మాట్లాడడం జగన్‌కు సరికాదు

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. గత నెలరోజులుగా పరారీలో ఉన్నారు. ఆయన కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఏపీ ఇలా తదితర ప్రాంతాల్లో పోలీసుల వేట కొనసాగు తూనే ఉంది.. బంధువులు, స్నేహితుల నివాసాలపై కూడా నిఘా పెట్టారు పోలీసులు.. అయితే, కాకాణి ఆచూకీ చెబితే బహుమతి ఇస్తాను అంటూ బంపరాఫర్ ఇచ్చారు మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడున్నాడో తెలియడం లేదు.. నేను ఆఫర్ ఇస్తున్నాను.. వైసీపీ వాళ్లు కానీ ఎవరైనా కావచ్చు ఆయన ఆచూకీ తెలిపితే కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని ఆలోచిస్తున్నా అని ప్రకటించారు.. అందరూ ముందుకు రండి.. కాకాణి ఆచూకీ తెలపాలని కోరారు.. పోలీసుల చొక్కాలు విప్పుతానని అన్నాడు.. సవాళ్లు విసిరారు.. తొడలు కొట్టారు.. ఇప్పుడు ఎక్కడున్నారు..? పిరికి పందలా దాక్కున్నారు..! అంటూ కాకాణిపై ఘాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యలు చేశారు.. గతంలో నాకు విదేశాలలో ఆస్తులు.. విదేశీ బ్యాంకులలో ఖాతాలున్నట్టు- తప్పుడు పత్రాలు విడుదల చేశారు.. ఆ కేసులో రెండు నెలల పాటు- దాక్కున్నారు.. సుప్రీంకోర్టు ఇచ్చిన కండిషన్ బెయిల్ తో బయటకు వచ్చారు.. ఇక, వైసీపీ ప్రభుత్వం రాగానే దోపిడీకి పాల్పడ్డారు.. నాపై తప్పుడు కేసులు పెట్టారు అని మండిపడ్డారు.. కాకాణి మాట్లాడిన భాష సరికాదు అని హితవు పలికారు.. అలాగే వల్లభనేని వంశీ కూడా.. జగన్ కు ఏమాత్రం మానవత్వం ఉన్నా వల్లభనేని వంశీ మాట్లాడినప్పుడే చర్యలు తీసుకోవాల్సిందని సోమిరెడ్డి అన్నారు.. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ కూడా పోలీసులపై మాట్లాడిన బాష సరికాదు.. అంత దిగజారి పోతారనుకోలేదన్నారు. కాకాణి దర్శనమిస్తే చూడాలని ఉంది.. చాలా రోజులైంది.. మంత్రులుగా పనిచేసిన వాళ్లు ఇలా పిరికివాళ్లుగా పారిపోతారని అనుకోలేదు అంటూ సెటైర్లు వేశారు.

# దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన వీహెచ్‌పీ



అమరావతి ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : రేపు (ఏప్రిల్19) దేశ వ్యాప్త సమ్మెకు విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పిలుపునిచ్చింది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ముర్షిదాబాద్ అల్లర్లలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలను వీహెచ్‌పీ ఖండించింది. బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది. బెంగాల్ హింసాత్మక ఘటనలకు వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ మేరకు వీహెచ్‌పీ అధ్యక్షుడు అలోక్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, అన్ని జిల్లాల్లోని వీహెచ్‌పీ సభ్యులు, మద్దతుదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. బెంగాల్ లో ఎమర్జెన్సీ విధించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల మేజిస్ట్రేట్లకు మెమోరాండం సమర్పించాలని చెప్పారు. దేశ వ్యాప్త సమ్మెకు విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పిలుపునిచ్చింది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ముర్షిదాబాద్ అల్లర్లలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలను వీహెచ్‌పీ ఖండించింది. బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది. బెంగాల్ హింసాత్మక ఘటనలకు వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ మేరకు వీహెచ్‌పీ అధ్యక్షుడు అలోక్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, అన్ని జిల్లాల్లోని వీహెచ్‌పీ సభ్యులు, మద్దతుదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. బెంగాల్ లో ఎమర్జెన్సీ విధించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల మేజిస్ట్రేట్లకు మెమోరాండం సమర్పించాలని చెప్పారు.

## మనవాళి రక్షణకు ఏసుప్రభు సిలువ వేయబడ్డారు.

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 18:** మనవాళి రక్షణ కోసం ఏసుప్రభు సిలువ వేయబడ్డారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ లో ఉన్న హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రై డే వేడుకలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవాళి రక్షణ కొరకు ఏసుక్రీస్తు ప్రభువు సిలువ వేయబడిన దినముగా శుభ శుక్రవారముగా క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారని, ఏసుప్రభువు చూపిన దయ, ప్రేమ, కరుణలను అందరూ పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మారుతి నగర్ కౌన్సిలర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం.

### -శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి వెలుగోడు ఏప్రిల్ 16:** రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రేగడగూడూరు గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ... రబీలో పండించిన జొన్నలకు సరైన మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రహించి జిల్లాకు చెందిన మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి, జిల్లా శాసన సభ్యులతో కలిసి తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ని కలిసి జొన్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దత్తు ధరను పెంచాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించి.. క్వింటాళ్లకు రూ. 3,371/- పెంచి కొనుగోలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలిపారు. రైతుల ఇక్కట్లను గుర్తించి తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి అచ్చం నాయుడు గారికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం.

### -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 18:** మహానంది మండలంలోని గాజులపల్లె, మహానంది గ్రామాల్లోని సబ్ స్టేషన్లలో మరమ్మత్తులు కారణంగా రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మూడవ శనివారం సందర్భంగా విద్యుత్ సబ్స్టేషన్లలో మరమ్మత్తుల పనుల నిమిత్తం, ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అహెూబిల లక్ష్మి నరసింహ స్వామి

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం.

**-గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను 6 నెలల్లో పూర్తిచేస్తాం. -కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి.**






**ఆంధ్ర ప్రగతి అహెూబిలం/ నంద్యాల, ఏప్రిల్ 18:** అహెూబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న కేంద్రమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆయనచే విశేష పూజలను చేయించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ అహెూబిల శ్రీలక్ష్మి నరసింహ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహెూబిలంలో స్వామివారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహెూబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కర్నూలు జిల్లాలో గల ఓర్వకల్ వద్ద గల సోలార్ ప్లాంట్ లో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు చేయడం జరుగు తోందని కేంద్రమంత్రి ప్రహ్లాదు జోషి తెలిపారు. ఓర్వకల్ మండలం పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను రానున్న 6 నెలల్లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని అన్నారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని త్వరలోనే పనులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మంత్రి జోషి హామీ ఇచ్చారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో సోలార్





ప్లాంట్ లో 1700 మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదనకు ముమ్మారంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

## ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయండి

**-టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 18:** ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయడంతో పాటు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి పాల్గొనేలా చూడాలని ఎంపీడీవోలు తాహిల్దరులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులు సైతం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని... ఈ మేరకు జిల్లాలో అందరినీ భాగస్వాములు చేసి స్వచ్ఛ అమలుపై ఆర్టీవోలు, డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమిషనర్లు, సిడిపివోలు, మండల మెడికల్ ఆఫీసర్స్, ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన కీబోర్డు, మౌస్, మానిటర్స్, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత జాబితాపై రసీదు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. స్పెషల్ అధికారులందరూ సంబంధిత మండలాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములు చేసే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని, వాటి పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన

# జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**-నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలిసింగ్ ను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు.**

**-పట్టణంలో నైట్ బీట్ లను,పోలీసు వారి పనితీరు పరిశీలన....**

**నంద్యాలను సేఫ్ సిటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

**-నంద్యాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి ....**

**నేర నివారణే లక్ష్యంగా అందరు పనిచెయ్యలి.**

**-అత్యవసరమైతే తప్ప అర్థరాత్రి వేళల్లో అనవసరంగా రోడ్ల పై తిరగకూడదని యువతకు హెచ్చరిక.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఏప్రిల్ 18:** నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాష్ట్ర గౌరవ డిజిపి గారి ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేసేందుకు గురువారం రాత్రి అన్ని ముఖ్యమైన రోడ్ల కూడళ్లలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. రాత్రి గస్తీ విధులలో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కృషి చేయాలని, నైట్ బీట్ సిబ్బందికి మరియు చెకింగ్ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి గస్తీలలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై కదలికలపై నిఘా ఉంచాలి. పోలీసు అదికారులు స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని తెలయజేశారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైట్ మరియు లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యక దృషి ఉంచి వారి వేలిముద్రలు తనిఖీ చెయ్యలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలి.పట్టణ మరియు గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ,అసాంఘిక కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు.కావున తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు "స్టాప్ అండ్ వాష్" (వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునే) కార్యక్రమాన్ని కొనసాగించాలి. జిల్లాలోని రద్దీ , ప్రధానమైన , ముఖ్యమైన, సమస్యాత్మకమైన నేరాలు జరుగే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఏర్పాటు చెయ్యాలి.





## అహెూబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని

## దర్శించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి.





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఏప్రిల్ 18:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం నల్లమల అరణ్యంలో వెలసిన అహెూబిలం నవ నరసింహ క్షేత్రాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు, ఆలయం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మ వార్లకు విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మండపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని అర్చకులు వేదాశీర్వాదంతో దీవించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ పూజల్లో కర్నూల్ ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నంద్యాల ఎంపీ ఆఫీస్ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, పుల్లయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అహెూబిలం మఠంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మీడియా సమావేశం నిర్వహించారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం.

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 18:**
ఏప్రిల్ 17 న శ్రీ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు..శ్రీ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5 , 1888 మద్రాసులో తిరుత్తణి లో సర్వేపల్లి వీరాస్వామి ,సీతమ్మ దంపతులకు జన్మించారు. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టిన మహనీయులు శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ గురువు మరో రూపమే సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మొదటి స్థానం గురువులకే దక్కుతుంది.ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే కాబట్టి వారిని గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం అవుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మహనీయులు. భారతరత్న ప్రవేశపెట్టిన తొలి సంవత్సరంలోనే భారతరత్న అవార్డు పొందిన మహనీయుడు. ఈయన 17- 4 -1975 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి, కోరారు.



## తిరుమల తిరుపతి దేవస్థానంలో వైసీపీవి చిల్లర రాజకియాలు.

-నాస్తికులు భూమన ఆరోపణలు దెయ్యాలు వేదాలు వళ్ళించినట్లుంది.
-ఆర్ కె రోజా విమర్శలు జీవిత జట్కా బండి కొత్త చిత్రంలో నటుల కోసం చూస్తున్నట్లుంది.
-గత వైసీపీ పాలనలో దేవతలకు, ఆలయాలకు, రథంలకు రక్షణ కరువు.
-పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడి పై ఆర్ కె రోజా మాటలు ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.
-టీ టీ డి గోశాలపై భూమన ఆరోపణలు అర్థరహితం.
-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఏప్రిల్ 18:**తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలపై మాజీ ఎమ్మెల్యే, మాజీ టీ టీ డి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం సాయంత్రం అహోబిలం క్షేత్రంలోని మఠంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు.దేవుని మీద నమ్మకం లేని వ్యక్తి, ర్యాడికల్స్ సంస్థల్లో పనిచేస్తూ కొట్లాది మంది ఆరాధ్య దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని నల్ల రాయి, చెప్పుతో కొడితే ఏ మౌతుందన్న భూమన కరుణాకర్ రెడ్డి కుట్ర రాజకీయాలను టీ టీ డి భక్తులే తిప్పికొట్టాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో రాష్ట్రంలో దేవాలయాలకు, దేవుళ్ళకు, దేవుని భూములకు, దేవుని రథంలకు రక్షణ లేదని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. టీ టీ డి చైర్మన్ గా భూమన పనిచేసిన కాలంలో అనేక అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు ముందు భూమన సమాధానం చెప్పాలని ఎంపీ శబరి డిమాండ్ చేశారు.గోశాల గురించి మాజీ మంత్రి ఆర్ కె రోజా తిరుపతిలో చేసిన హడావిడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడు అని చూడకుండా ఆర్ కె రోజా మాట్లాడడం ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, వైసీపీ కొత్త బతుకు జట్కా చిత్రం కోసం నటులను ఎతుక్కున్నట్లు ఉందని, మహిళగా రోజా ఆలా మాట్లాడడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తుందని, వైసీపీ ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం పూర్తిగా రద్దు అయ్యేంత వరకు ముస్లిం సమాజం పోరాడాలి.

### -పిలుపు నిచ్చిన వైఎస్సార్సీపీ మైనార్టీ నేతలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 18:**
ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం జరిగే వక్ఫ్ సవరణ చట్టాన్ని అములు కాకుండా ప్రతి ఒక్కరు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని, పూర్తిగా రద్దు అయ్యేవరకు ఉద్యమించాలని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ మైనార్టీ నేతలు ఇంటెక్చువల్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, మౌలానా ఇంతియాజ్ అహ్మద్, షఫీ, హాఫీజ్ అబ్దుల్ గఫూర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వక్ఫ్ సవరణ బిల్లుపై వ్యాక్యానించారు.
ఈ సందర్భంగా మౌలానా ఇంతియాజ్ అహ్మద్, రసూల్ ఆజాద్, దేవనగర్ బాష మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం కేంద్రంలోని ఉభయ సభలలో ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం కలిగించే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెడితే అందుకు మద్దతుగా టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతు పలకడం ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేయడమన్నారు. ముస్లింల ఓట్లతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు తమను మోసం చేశారని ముస్లింల శ్రేయస్సు కొరకు అల్లాపేరున దాతలు ఇచ్చిన భూములను కొల్లగొట్టేందుకు నల్లచట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఇది అన్యాయం అన్నారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నేతలు రెండు సభలలో వ్యకిరేక ఓటు వేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లింలకు మద్దతుగా వైఎస్సార్సీపీ ఆద్వర్యంలో నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి నాయకత్వలో గాంధీ చౌక్ నందు మహాధర్నా నిర్వహించి అన్ని పార్టీల మద్దతుతో నిర్వహించారని పేర్కొన్నారు. ముస్లిం అయి ఉండి కూడా మౌలానా ముస్తాక్ అహ్మద్ ముస్లింలకు నష్టం కలుగుతుంటే వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకించకుండా మద్దతు పలకడం దారుణంగా ఉందన్నారు. నాడు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అని అనేక సభలను నిర్వహించారని నేడు అటువంటి ధైర్య ముస్లింలకు ఇవ్వకపోగా నేడు ఆయన టీడీపీ రాజ్యాంగ పరిరక్షణ వేదికకు మద్దతు పలకడం సబబుగా లేదన్నారు. లక్షలాది ఎకరాలను కొల్లగొట్టేందుకు మోడీ చేస్తున్న కుట్రలను ముస్లిం సమాజం ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టాలని ఉద్యమాన్ని మరింత ఉద్రుతం చేయాలని వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేసేంత వరకు పోరాడాలని కోరారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి.





ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఏప్రిల్ 18:
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నూరాణి మసీద్ ప్రాంగణంలో పలువురు ముస్లిం మైనార్టీ నేతలు ప్రముకులతో కలిసి ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించి వ్యతిరేక చర్యలు చేపట్టడం అన్యాయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింల స్వేచ్ఛను హరించేలా వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించినదని వెంటనే చట్టాన్ని రద్దు చేసి సంక్షేమానికి పెద్దపీటవేయాలన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సవరణ చట్టానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ ను స్వీకరించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.

## మస్కట్‌కు వెళ్లిన కార్మికుల అవస్థలు

### ఏజెంట్ల మోసంతో రోడ్డున పడ్డ చిక్కోలు వాసులు

### ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి రామ్మోహన్



శ్రీకాకుళం, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :
శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజారపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో కంపెనీ చేత పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు- పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటు-ంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.కాగా, పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లిన 9 మంది వలస కూలీలు ఒమన్ రాజధాని మస్కట్÷రిళి చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాము మస్కట్ కి వెల్డింగ్ పనిమీద వచ్చామని, అయితే తాము ఇక్కడకి వచ్చిన తరువాత క్లీనింగ్ చేయమని చెబుతున్నారని, తమ ఏజెంట్లు ఇక్కడ పని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా తమకు కనీసం ఆహారం కూడా లేదని వాపోయారు. తాము వచ్చినప్పటి నుంచి ఏజెంట్లకు సమస్యలు చెప్తున్నా పట్టించుకునే నాధుడు లేడని, ఇప్పుడు తామంతా నడిరోడ్డున పడ్డామని, డబ్బులు కట్టాలంటూ మమ్మల్ని బెదిరిస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు.

## ఎస్సీ రిజర్వేషన్లపై నోటిఫికేషన్ జారీ

### ఆయా వర్గాలకు రిజర్వేషన్ల వర్తింపు

అమరావతి ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : ఎస్సీ వర్గీకరణపై ఉపకులాలకు వర్తించే రిజర్వేషన్లను నిర్వచిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి గురువారం ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తాజాగా రిజర్వేషన్ నిబంధనలు, మార్గదర్శకాలు విడుదల చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీని ప్రకారం.. మొదటి గ్రూప్‌లో ఉన్న రెల్లి సహా 12 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. రెండో గ్రూప్‌లో మాదిగ సహా 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్, మూడో గ్రూప్‌లో మాల సహా 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఎస్సీ వర్గీకరణ కింద మొత్తం 15 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. మొత్తం 200 రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు కేటగిరిల్లోనూ మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక వేళ అర్హులు లేకుంటే తదుపరి నోటిఫికేషన్‌కు ఖాళీలను బదలాయిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ప్రధానమంత్రి సూర్య ఘ ర్ సోలార్ పథకం ద్వారాసబ్సిడీ ని పొందండి.

### -నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్.



ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 18:
వినియోగదారులకు అవగాహన కలిగిస్తున్న డోన్ మండల ఏఈ నాగేశ్వర్ రెడ్డి సిబ్బందికి ధన్యవాదాలు. శుక్రవారం రోజు పత్రికా విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ డోన్ పట్టణంలో డోన్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగేశ్వర్ రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది డోన్ పట్టణ పురవీధుల యందు వినియోగదారులకు సూర్యమిత్ర సోలార్ వినియోగించుకోవడం వలన ప్రభుత్వ సబ్సిడీ బ్యాంకు రుణాలు పొంది కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని విద్యుత్ బిల్లులు చెల్లించిన తర్వాత కూడా కుటుంబానికి కొంత ఆదాయ వనరులు చేకూరుతాయని సిబ్బంది ప్రతి వినియోగదారునికి సూచనలు సలహాలు అందించడం జరిగినది నంద్యాల జిల్లాలో డోన్ మండలంలో విద్యుత్ అధికారులు సూర్య పథకం గురించి మంచి అవగాహన కలిగిస్తున్నారని ఈ అవగాహన వలన దారిద్ర రేఖకుదిగువగా ఉన్న కుటుంబాలకు ఆర్థిక వనరులు చేకూరుతాయని ఇది మంచి పథకం అని గుజరాత్ రాష్ట్రంలో అతి వినియోగదారుడు నెలకు 5000 రూపాయలకు పైగా సంపాదించుకోగలుగుతున్నారని ఈ పథకమును కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని గుజరాత్ రాష్ట్రం మొత్తం ప్రతి కుటుంబము సోలార్ సబ్సిడీని పొందుతున్నారని సోలార్ వాడడం వలన వాతావరణ కాలుష్యం కూడా కలుషితం కాకుండా ఉంటుందని ఈ పథకాన్ని ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగించుకోవాలని అదేవిధంగా విద్యుత్ అధికారులకు మరియు ఏఈ నాగేశ్వర్ రెడ్డి కి వినియోగదారుల సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ఓర్వకల్లు గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించిన

### కేంద్ర మంత్రి ప్రహల్లాద జోషి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





**ఓర్వకల్లు::** ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :
ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్, విండ్ పవర్ ప్రాజెక్ట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపు ల ద్వారా టర్బైన్ ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత వెంకటరెడ్డి వెంకటరెడ్డి తో పాటు గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెమాట్లాడుతూఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ యొక్క వేగవంతమైన పురోగతిని ప్రశంసించారు.ప్రపంచంలోనే మొట్టమొదటి మరియు అతిపెద్ద రకమైన ప్రాజెక్ట్ గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ మన దేశంలో ఉండడం గర్వకారణం అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ సామర్థ్యానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అన్నారు.. ఈ మార్గదర్శక ప్రయత్నాన్ని సాధ్యం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అన్నారు. గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని అదే విధంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు.. స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ మరియు డిమాండ్‌పై సరఫరా కోసం రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో మరియు పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.. కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

## రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి -కర్నాటక సిఎం సిద్దరమాయ్యకు రాహుల్ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి



వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు.

ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు**

**పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం**

**నగరంపై క్యుములోనింబస్ మేఘాలు ఆవరణ**



హైదరాబాద్, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ-, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.

# ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్న ప్రభుత్వం

## రతన్ టాటా భారతరత్నకు అర్హుడు

## లాంలో టాటా విగ్రహావిష్కణలో రఘురామ

గుంటూర, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్నామని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు అన్నారు. ప్రభుత్వాన్ని గాడిలో పెట్టి, ఒక్కో సమస్యను అధిగమించే ప్రయత్నంలో సిఎం చంద్రబాబు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు.

శుక్రవారం)రతన టాటా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘురామ పాల్గొని మాట్లాడారు. గుంటూరులోని లాంలో ఓ స్తిరాస్థి సంస్థ నూతన వెంచర్‌లో రతన్ టాటా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది అన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని తెలిపారు. దేశానికి, ప్రజలకు రతన్‌టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాసినట్లు- రఘురామ గుర్తుచేశారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని రఘురామ అభినందించారు. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదు గొప్ప మానవతావాదని అభివర్ణించారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని ప్రశంసించారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని అందరి కోరిక అని రఘురామకృష్ణరాజు చెప్పారు. ఈ విషయంపై తాను నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశానని రఘురామకృష్ణరాజు చెప్పారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. టీడీపీ నేత కోడెల శివప్రసాదరావుతో తనకు సన్నిహిత సంబంధం ఉందని చెప్పారు. టీడీపీ హయాంలో మాజీ స్పీకర్ కోడెలపై వైసీపీ నాయకుల చిల్లర మాటలను తాను వ్యతిరేకించానని గుర్తుచేశారు. ఇలా తాను వ్యతిరేకించటంతో జగన్ తనను దూరం పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిట్ ముందు విచారణకు హాజరైన ఉపేందర్ రెడ్డి

విజయవాడ, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పాత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి (రాజ్ కసిరెడ్డి) తండ్రి ఉపేందర్‌రెడ్డి మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను విచారించారు. గురువారం ఉపేందర్‌రెడ్డి సిట్ ఎదుట హాజరవగా.. సుమారు 6 గంటలపాటు- అధికారులు విచారించారు. రాజ్ కసిరెడ్డి ఆచూకీ, ఆర్థిక లావాదేవీలు, ఆయనతో సంబంధాలున్న వ్యక్తుల గురించి ఆరాతీశారు. సిట్ అధికారులు ఏమడిగినా తనకేమి తెలియదని, గుర్తులేదని ఉపేంద్రరెడ్డి సమాధానాలిచ్చారు. దీంతో ఆయనను శుక్రవారం మరోసారి విచారించారు.

---------

# ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

## తప్పులు ఎత్తిచూపుతూనే ఉంటా: భూమన

తిరుపతి, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :ఒక్క కేసు కాదు.. ఇలాంటివి మరో 100 కేసులు పెట్టినా తాను భయపడే వ్యక్తిని కానని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.. తనపై కేసులు పెట్టడంపై స్పందించిన ఆయన.. నాపై వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననం చేస్తే భయపడతాం అనుకుంటే మీ భ్రమ.. మీ తప్పుల్ని ఎత్తి చూపుతూనే ఉంటా, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటా.. తప్పుడు కేసులు పెట్టడం వల్ల భయపడిపోతాం అనేది మీ భ్రమ మాత్రమే అంటూ కౌంటర్ ఎటాక్ చేశారు.. కేసుల వల్ల నేను ధర్మం వైపు నిలబడకుండా పోవడం అన్నది ఎట్టి పరిస్థితుల్లో జరగు అన్నారు భూమన.. న్యాయం మా వైపు ఉంది, నాపై ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టిన నేను భయపడే వ్యక్తిని కాను అన్నారు.ఇక, విద్యార్థి దశ నుంచి పోరాటాలు నుంచి వచ్చిన వాడిని.. ఏ తప్పు జరిగినా నేను నిలదీస్తూనే ఉంటాను అన్నారు భూమన.. మీ పాలనలో జరిగే అరాచకాలు ప్రశ్నించక పోతే పాపం అవుతుంది.. దేవుడ్ని అడ్డుపెట్టు-కుని తప్పుడు వాగ్దానాలు చేసి మీరు అధికారంలోకి వచ్చారు.. మీ పాలనలో 10 నెలలు కాలంలో టీ-టీ-డీ అప్రదిష్ట పాలు అయ్యింది.. రాష్ట్ర ప్రజలు, హిందువులు అందరూ గమనిస్తున్నారని అని వ్యాఖ్యానించారు టీ-టీ-డీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. కాగా, గోశాలలో ఆవుల మృతిపై అసత్య ఆరోపణలు చేశారని, భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని ఎస్వీయూ పోలీస్ స్టేషన్‌లో భూమనప కేసు నమోదు చేశారు.. భూమనపై ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు టీ-టీ-డీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్‌ల కింద భూమనపై ఎస్వీయూ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై చర్యలు తీసుకోవాలని కోరారు

------

# సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

## నేషనల్ హెరాల్డ్ కేసుపై బండి సంజయ్

హైదరాబాద్, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి :: భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది -టెన్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్

ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్సకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్-ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# వారిద్దరే చరిత్ర సృష్టించిన నాయకులు

## మహారాణాప్రతాప్ సింహ్ విగ్రహావిష్కరణలో రాజ్‌నాథ్

ఛత్రపతి శంభాజీనగర్, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : మేవాడ్‌ని పాలించిన మహారాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఇద్దరూ నిజమైన జాతీయ హీరోలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. అంతేగానీ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాదన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు- చేసిన మహా రాణాప్రతాప్ విగ్రహాన్ని సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ధైర్యం, దేశభక్తికి మహారాణా ప్రతాప్ ప్రతిరూపమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ నుంచే ప్రేరణ పొందారని తెలిపారు. భారత స్వాతంత్ర్యానంతరం కొందరు వామపక్ష చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీ మహారాజ్‌కు తగినంత గుర్తింపు ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ఔరంగజేబును మాత్రం ప్రశంసించారని పేర్కొన్నారు. ఔరంగజేబును హీరోగా భావించేవారు అతడి క్రూరత్వం, ఛాందసవాదంపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన పుస్తకం చదివాలని ఈ సందర్భంగా సూచించారు. మహారాణా ప్రతాప్ తన ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. అక్బర్ ఆధిపత్యాన్ని సవాల్ చేశారని.. అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి తన ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆదివాసీలు, ముస్లింలు ఆయన సైన్యంలో భాగంగా ఉండేవారని.. హాకీం ఖాన్ సూరి మొఘలులతో జరిగిన హల్దిఘాటీ- యుద్ధంలో తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. ముస్లిం యువకులు శివాజీ మహారాజ్‌కు బాడీగార్డుగా ఉండేవారన్నారు.

----------

# అమరావతిలో 2న ప్రధాని మోడీ పర్యటన మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పటు

అమరావతి, ఏప్రిల్ 18 ఆంధ్ర ప్రగతి : ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్న వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంత్రులతో కమిటీలను ఏర్పాటుచేసిది. రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రధాని పర్యటన కొనసాగనుంది.. భారత ప్రధాన మంత్రి రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు .. ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం.. అందులో భాగంగా.. ప్రధాని మోడీ ఏపీ పర్యటన ఏర్పాట్లకు సంబంధించి ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు దారీ చేసింది.. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమర్ యాదవ్, నాదెండ్ల మనోహర్.. కొల్లు రవీంద్ర సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన.. సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు- ... ఇతర శాఖలతో



సమన్వయం చేసుకుని కమిటీ నిర్ణయాలు తీసుకోనుంది. ఇప్పటికే ప్రధాని మోడీ పర్యటన కోసం నోడల్ ఆఫీసర్‌గా వీర పాండ్యన్‌ను నియమించింది. రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఇప్పటికే ఖరారైంది. మే 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు ప్రధాని.. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ క్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.

### హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్!

## పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే ఇంటిదారి!!



2025 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన ఇంకా కొనసాగుతూనే ఉంది. రీసెంట్‌గా పంజాబ్‌పై విజయంతో ట్రాక్ ఎక్కిందనుకునే లోపే తాజాగా ముంబయితో మ్యాచ్‌లో డీలా పడింది. దీంతో 7 మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఇకపై మ్యాచ్‌లన్నీ నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితిలో హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్! జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే భారత్ వీడిచి ఆస్ట్రేలియాకు వెళ్లిపోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కమిన్స్ భార్య సోషల్ మీడియాలోషేర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. కమిన్స్ సతీమణి బెక్కీ కమిన్స్ ప్రస్తుతం భారత్‌లో ఉంటూ సన్‌రైజర్స్ టీమ్‌ను ప్రోత్సహిస్తోంది. తాజాగా ఆమె ఇండియాను వీడిచి వెళ్లిపోతున్నట్లు శు క్రవారం ఓ పోస్ట్ షేర్ చేసింది. 'గుడ్ బై ఇండియా. ఈ అందమైన దేశానికి రావడాన్ని ఎప్పుడూ ఇష్టపడతాం' అని పోస్ట్‌కు క్యాప్షన్ రాసుకొచ్చింది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఈ ఫొటోలో కమిన్స్ కూడా ఉన్నాడు. అంతేకాకుండా లగేజ్ కౌంటర్ వద్ద నిల్చొని ఉన్న కమిన్స్ ఫొటోను కూడా మరో పోస్ట్‌లో షేర్ చేసింది. 'కమిన్స్ లగేజ్ ఎల్లప్పుడూ ఎక్కువగానే ఉంటుంది' అని క్యాప్షన్ జోడించింది. దీంతో భార్యతోపాటు కమిన్స్ కూడా ఐపీఎల్ మధ్యలోనే ఇండియా విడిచి వెళ్లిపోతున్నాడంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే సన్‌రైజర్స్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. జట్టును ఇలాంటి పరిస్థితుల్లో వదిలి వెళ్లకూడదంటూ కామెంట్ చేస్తున్నారు. అయితే కమిన్స్ భారత్ విడిచి ఎక్కడకు వెళ్లడం లేదని తెలుస్తోంది. అతడు తన భార్యకు సెండాఫ్ ఇవ్వడం కోసమే ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లినట్లు సమాచారం. మరోవైపు కమిన్స్ జట్టను వీడడంపై కూడా సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఎటువంటి అప్డేట్ ఇవ్వలేదు. అందుకే కమిన్స్ మిగిలిన సీజన్‌లో జట్టుతోనే ఉండే ఛాన్స్ ఉంది. కాగా, గురువారం ముంబయితో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 40 పరుగులు టాప్ స్కోరర్. అనంతరం ఈ లక్ష్యాన్ని ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విల్ జాక్స్ (36), రికెల్టన్ (31), రోహిత్ (26), సూర్య (26), పాండ్య (21), తిలక్ (21లి) ఫర్వాలేదనిపించారు.

## చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్



చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్‌ను చెన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 10మ్యాచ్ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్‌కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది.బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్‌ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్‌నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్‌కు మళ్లీ ఐపీఎల్ అడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్‌మెంట్‌లో బ్రెవిస్‌ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్‌లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్‌లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!



## ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి

వాళ్లు
మాత్రం
మైదానంలో సరదాగా
తిరుగుతున్నారు
అందరికీ ఆ రోజు ఉదయాన్నే
గట్టిగా చెప్పాను

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలు రచించడం, సరదా చర్యలతో ఉండటమే కాదు.. సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు కోపంగా కూడా ప్రవర్తిస్తాడన్న సంగతి తెలిసిందే. అందరిముందే వారిని గట్టిగా తిడుతూ కూడా కనిపిస్తుంటాడు. అలా 2024లో ఇంగ్లాండ్ తో టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో అతడు.. టీమ్ మేట్స్‌ను ఫ్రస్టేషన్‌తో అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డై తెగ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్న హిట్ మ్యాన్.. అలా ఎందుకు అన్నాడో వివరించాడు."మీరేమైనా గార్డెన్‌లో వాకింగ్ కు వచ్చారా.." అంటూ సహచర ఆటగాళ్లను తీవ్ర స్వరంతో మందలించాడు రోహిత్ శర్మ. దాని గురించి మాట్లాడుతూ.. "ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. అప్పుడు ఓవర్ ముగిసిన సమయంలో మా ఆటగాళ్లు.. ఏదో గార్డెన్ లో వాకింగ్‌కు వచ్చినట్లుగా ప్రశాంతంగా అటు ఇటు తిరుగుతున్నారు. ఒక్కరు కూడా పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా అస్సలు కనిపించలేదు. నేను స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్నాను. మ్యాచ్ ఎక్కడ చేజారిపోతుందేమోనని అనిపించింది. అది మాకు ఎంతో ముఖ్యమైన గేమ్. మేం గెలిచి తీరాల్సిన మ్యాచ్ అది. అందుకే ఈరోజు అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను. కానీ వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు. దీంతో రెండు మూడు ఓవర్లు చూశా. క్రికెట్ ఇలా ఆడకూడదు. అందుకే నాకు కోపం వచ్చింది. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను విడదీయాలని చెప్పాను. అలాంటి పరిస్థితుల్లో అందరూ కలిసి శ్రమిస్తేనే ఫలితం వస్తుంది. కానీ అప్పుడు మా వాళ్లంతా ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ అప్పుడు జరిగిన సంఘటనను వివరించాడు.ప్రస్తుతం రోహిత్ శర్మ.. ఐపీఎల్ 2025లో సరైన ప్రదర్శన చేయట్లేదు. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లలో 13.67 సగటుతో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. ఇక రీసెంట్ గా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో కూడా రోహిత్ భారీ స్కోర్ చేయలేకపోయాడు. 16 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఉన్నది కాసేపే అయినా తనదైన స్టైల్ లో దూకుడుగా అదిరిపోయే షాట్లు ఆడాడు. అందులో 3 సిక్సర్లు కూడా ఉన్నాయి.

## చాహల్ చాలా ఇష్టం!

### పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచులో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలానే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.

## పంజాబ్‌దే మ్యాచ్.. స్వంత గడ్డపై ఆర్సీబీకి మరో ఓటమి



స్వంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీపై పంజాబ్ కింగ్స్ సునాయాస విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

స్వంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీపై పంజాబ్ కింగ్స్ సునాయాస విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ) జట్లు ఈ రోజు (ఏప్రిల్ 18) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడ్డాయి. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో ఏకంగా రెండో స్థానానికి ఎగబాకింది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ పంజాబ్ బౌలర్లు అందరూ రాణించారు. పంజాబ్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్), కెప్టెన్ రజత్ పటీదార్ (23) తప్ప మిగిలిన బ్యాటర్లు ఎవరూ పది పరుగులు కూడా చేయలేకపోయారు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 14 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్, ఛాహల్, బ్రార్, జాన్సన్‌కు రెండేసి వికెట్లు తీసుకున్నారు. జేవియర్ ఒక్క వికెట్ తీశాడు.

96 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కూడా ఆరంభంలో త్వరగా వికెట్లు కోల్పోయింది. హాజెల్ వుడ్ (3/14) రాణించడంతో పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ (13), ప్రియాంశ్ (16), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (6), జాస్ ఇంగ్లీష్ (14) త్వరగానే అవుటయ్యారు. అయితే, లక్ష్యం తక్కువగా ఉండడంతో నేహాల్ వధేరా (33) సమయోచితంగా రాణించి పంజాబ్‌కు విజయం అందించాడు. దీంతో పంజాబ్ 12.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఇది పంజాబ్‌కు ఈ సీజన్‌లో ఇది ఐదో విజయం. ఆర్సీబీకి మూడో పరాజయం.



# వివాదంలో 'జాట్'...

## హీరో సన్నీ డియోల్, రణ్‌దీప్ హుడాపై కేసు నమోదు!



బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ నటించిన తాజా చిత్రం 'జాట్' వివాదంలో చిక్కుకుంది. ఈ మూవీలో నటించిన సన్నీ డియోల్‌తో పాటు రణ్‌దీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్‌పై కేసు నమోదైంది. జాట్ సినిమాలోని ఓ సన్నివేశంలో మతపరమైన మనోభావాలను దెబ్బతీశారనే ఆరోపణలపై తాజాగా జలంధర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఈ చిత్రాన్ని టాలీవుడ్ దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనతో పాటు నిర్మాతలపైన కూడా కేసు పెట్టారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 299 ప్రకారం కేసు నమోదైనట్లు సమాచారం.ఇక, ఏప్రిల్ 10న విడుదలైన జాట్ చిత్రంలో క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసే రీతిలో ఓ సన్నివేశం ఉన్నట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు. యేసు క్రీస్తును అగౌరవపరుస్తున్న రీతిలో సీన్ ఉన్నట్లు ఆయన ఆరోపించారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలు ఉన్న ఈ పవిత్ర మాసంలో కావాలనే ఈ మూవీని విడుదల చేశారని, క్రైస్తవుల్లో ఆగ్రహాన్ని తెప్పించి, దేశంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేశారని, అందుకే దర్శకుడు, నిర్మాత, రచయితపై కేసు పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇక ఈ యాక్షన్ చిత్రంలో వినీత్ కుమార్ సింగ్, సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా, ప్రశాంత్ బజాజ్, జరీనా వహాబ్, రమ్యకృష్ణ, జగపతి బాబు వంటి భారీ తారాగణం నటించారు. రణదీప్ హుడా ప్రతినాయకుడిగా కనిపించారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదలైంది. మొదటి వారాంతంలో బాక్సాఫీస్ వద్ద రూ. 32 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

# కేజీఎఫ్ బ్యూటీ ఈసారి గట్టిగా కొట్టాల్సిందే!

కేజీఎఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీకి శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా పరిచయమైన విషయం తెలిసిందే. బీటెక్ చదివిన అమ్మడు.. కొంతకాలంపాటు జాబ్ చేసి రిజైన్ చేసింది. ఆ తర్వాత మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసి.. పలు యాడ్స్ లో అలరించిందనే చెప్పాలి. అదే సమయంలో మిస్ కర్ణాటక, మిస్ సూపర్ నేషనల్ సహా పలు టైటిల్స్ ను దక్కించుకుంది. అప్పుడే ఆమె పిక్స్ చూసిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. ఆడిషన్స్ కు పిలిచారు. ఆ తర్వాత హీరోయిన్ గా సెలెక్ట్ చేశారు. అయితే ప్రశాంత్ నీల్, రాకింగ్ స్టార్ యష్ కాంబినేషన్ లో వచ్చిన కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ఎలాంటి హిట్ అయ్యాయో స్పెషల్ గా చెప్పనక్కర్లేదు. ఆ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా శ్రీనిధి శెట్టినే యాక్ట్ చేసింది. ఒండు సినిమాలకు గాను ఏడేళ్లపాటు కేటాయించిన శ్రీనిధి.. ఓ రేంజ్ లో పాపులారిటీ సొంతం చేసుకుంది. స్టార్ డామ్ కూడా దక్కించుకున్నా దాన్ని కాపాడుకోలేకపోయిందనే చెప్పాలి. కేజీఎఫ్ సినిమా తర్వాత విక్రమ్ చియాన్ మూవీ కోబ్రాలో ఆమె నటించగా, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ గా మారింది. దీంతో అమ్మడికి అవకాశాలు తగ్గిపోయాయి. రెండు ఇండస్ట్రీ హిట్స్ కొట్టినా.. ఆమె ఇంటి తలుపును ఛాన్స్ లు తట్టలేదు. ఆ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మూవీ తెలుసు కదాలో హీరోయిన్ గా సెలెక్ట్ అయింది. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాతో టాలీవుడ్ డెబ్యూ ఇచ్చేందుకు సిద్ధమైంది అమ్మడు. రివర్స్ గేర్ ప్రస్తుతం షూటింగ్ జరుగుతుండగా,.. ఇంకా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయలేదు. అయితే తెలుసు కదా కన్నా ముందే హిట్ -3 మూవీతో టాలీవుడ్ లో సందడి చేయనుంది. నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను కాంబినేషన్ లో రూపొందుతున్న ఆ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆడియన్స్ లో ఓ రేంజ్ లో హోప్స్ ఉన్నాయి. దీంతో మూవీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే హిట్-3లో శ్రీనిధికి మంచి ప్రాధాన్యం ఉన్న రోల్ దక్కి.. మూవీ బ్లాక్ బస్టర్ విజయం సాధిస్తే ఆమె కెరీర్ స్వింగ్ లోకి వెళ్లే అవకాశాలు ఫుల్ గా ఉన్నాయి. తెలుగులో వరుస ఛాన్స్ లు అందుకునే స్కోప్ కూడా ఉంది. కాబట్టి గట్టి హిట్ కొట్టాల్సిందేనని అంతా అంటున్నారు. మరి హిట్-3 మూవీ ఎలా ఉంటుందో.. శ్రీనిధికి ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి



# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.



# తారక్‌పై రాజమౌళి ప్రశంసలు



'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. "ఆర్ఆర్ఆర్ సినిమాలోని కొమురం భీముడో పాటలో తారక్ అద్భుతంగా నటించాడు. ఈ పాటలో అతను శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు"అని అన్నారు. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లో అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలాఉండగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో వచ్చిన బ్లాక్‌బస్టర్ ఫాంటసీ వండర్ మూవీ యమ దొంగ. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్‌తో తెరకెక్కిన 'యమ దొంగ'తో రాజమౌళి సత్తా చాటారు. ఇక ఇందులో మోహన్ బాబు ఓ ముఖ్యమైన పాత్రలో నటించారు. అయితే మే 20న తారక్ పుట్టినరోజు కాగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా మళ్లీ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రింట్ 4కేలో రీ మాస్టర్ చేయడం జరిగింది. ఇప్పుడు 'యమదొంగ' సరికొత్తగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.

# నాకు గుడి కట్టండి...

## ఫ్యాన్స్ ను కోరుతున్న ఊర్వశి రౌతేలా

బాలీవుడ్ నటి, ఐటమ్ బాంబ్ ఊర్వశి రౌతేలా మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తెలుగులో 'వాల్తేరు వీరయ్య', 'స్కంద' వంటి చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నర్తించి గుర్తింపు పొందిన ఈమె, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఉత్తర భారతదేశంలో తన పేరు మీద ఒక గుడి ఉందని, అదే విధంగా దక్షిణాదిలో కూడా అభిమానులు తనకు గుడి కట్టాలని కోరుకుంటున్నానని ఆమె పేర్కొనడం వివాదానికి దారితీసింది.ఇటీవల ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ, "నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్న ఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్‌లో చిరంజీవి సినిమాతో ఎంట్రీ ఇచ్చి, వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు రావడంతో నాకు ఇక్కడ కూడా అభిమానులు ఏర్పడ్డారు. ఉత్తరాదిలో లాగే దక్షిణాదిలో కూడా నా అభిమానులు గుడి కట్టాలని కోరుకుంటున్నాను," అని అన్నారు.ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆమె ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తుండగా, మరికొందరు ఆమె వ్యాఖ్యలు అతిశయోక్తిగా ఉన్నాయని, ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా 'తనకు గుడి కట్టాలి' అని కోరడంపై తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ జరుగుతోంది.

గతంలో కూడా ఊర్వశి రౌతేలా కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సందర్భాలున్నాయి. తాను నటించిన సినిమా వంద కోట్లు వసూలు చేసిందని, అదే సమయంలో విడుదలైన కియారా అద్వానీ సినిమా ఫ్లాప్ అయిందని ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. తాజాగా గుడికి సంబంధించిన వ్యాఖ్యలతో ఆమె మరోసారి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.



# ఓటిటిలోకి విక్రమ్ యాక్షన్ థ్రిల్లర్..

తమిళ హీరో చియాన్ విక్రమ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'వీర ధీర శూరన్ పార్ట్ 2'. అరుణ్ కుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో దుషార విజయన్ హీరోయిన్‌గా నటించింది. విజయ్ సేతుపతి, ఎస్ జే సూర్య, సూరజ్ వెంజర కీలక పాత్రలో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా కోలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకుంది. థియేటర్లలో విడుదలై నెల రోజులు కాకముందే ఇప్పుడీ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. ఏప్రిల్ 25 నుంచి ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది.

